VISALAANDHRA Phone 6396

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 152 | విజయవాడ 12—9—1967 మంగళవారం | 6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
నెలకు	రు. 3.75	రు. 4.25
3 నెలలకు	రు. 11.25	రు. 12.75
6 నెలలకు	రు. 22.00	రు. 25.50
సంవత్సరానికి	రు. 44.00	రు. 51.00

బియ్యం సరఫరాలో కేంద్రం వివక్షకు నిరసనగా కేరళ బంద్

రాష్ట్రమంతటా పౌర కార్యకలాపాలు పూర్తి స్తంభన

ప్రభుత్వ కార్యాలయాలన్నీటికి సెలవు ప్రకటన

తిరువనంతపురం, సెప్టెంబరు 11

కేరళకు తగినన్ని బియ్యం సప్లయి చేయటానికి నిరాకరించుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి అసమ్మతిగా ఐక్యసంఘటన 'బంద్' పిలుపునందుకొని కేరళలో ఈరోజు సంపూర్ణ హర్తాళ్, సమ్మె జరిగింది. బంద్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించింది.

పి అండ్ టి శాఖ కార్యాలయాలు, అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం కూడా బంద్ ఫలితంగా మూతబడ్డాయి.

తిరువనంతపురం, కాలికట్ ఎర్నాకుళం తదితర పట్టణాలలో దుకాణాలు, ఫ్యాక్టరీలు, విద్యాలయాలు, హోటళ్ళు, మూతబడటంతో బస్టు బస్సులూ తిరగటంలేదు. కనీసం సైకిళ్ళు, సైకిలిరిక్షాలుకూడా రోడ్లపై కనుపించటం లేదు.

వార్తా పత్రికలు సైతం మూతబడ్డాయి. ఆలిండియా రేడియో కేంద్రం ప్రసారాలు నిలిచిపోతే పోయినా, ఉదయం 6 గంటలలోపు కార్యాలయం చేరుకున్న సిబ్బందితో అతి కష్టం మీద పని చేస్తున్నది. ఉదయం 6 గంటల నుండి ఆలిండియా రేడియో కేంద్రం. టెలిఫోన్ ఎక్స్ఛేంజి వగైరా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలవద్ద ఆహార ప్రదర్శనలు ఘోరావో ప్రారంభించారు. మలబార్ ప్రాంతం అంతా 'బంద్' వల్ల ప్రజా జీవితం స్తంభించిపోయింది. బ్యాంకులు, వాణిజ్య సంస్థలు పూర్తిగా మూత పడ్డాయి. తిరువనంతపురంలోని బ్యాంకులు తెరిచినా ఎవ్వరూ రావటంలేదు.

అధికారులే స్వయంగా ఆఫీసులకు. మార్గమధ్యంలోని బందోబస్తు ప్రదర్శకులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

తిరువనంతపురంలో ఉదయం 7 గంటల నుండి ఒక్క బండికూడా బయటకు రాలేదు.

తిరువనంతపురం హెడ్‌పోస్టాఫీసులో సుమారు 25 వేల ఉత్తరాలు పార్శిళ్ళు పోగుపడిపోయాయి. టెలిఫోన్ ఎక్స్ఛేంజీ రాత్రిడ్యూటీకి వచ్చిన ఆపరేటర్లే పనిచేస్తున్నారు. వారికి అధికారులు భోజనం ఏర్పాట్లు చేశారు.

రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ తన బస్సుల్ని నిలిపివేసింది.

కొన్ని వార్తాపత్రికల పెనేజీమెంట్లు ఈరోజు సెలవు ప్రకటించాయి. మరికొన్ని కార్మికులు లేనందున బంద్ అయినాయి. 'మళయాళ మనోరమ' సంస్థకు కార్యాలయాన్ని

(మరుసటి 5 వ పేజీలో)

మంగళగిరి దేవస్థానంలో చోరి

రు 800 విలువచేసే ఇత్తడి కాగుల అపహరణ

(విశాలాంధ్ర విలేకరి)

మంగళగిరి, సెప్టెంబరు 11

మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గత రాత్రి వంటగది తాళాలు విరగ్గొట్టి దొంగిలించినవి. గుడికి ముగ్గురు మనుషులు సహజ రాత్రున్న దాదాపు రు 800 లు విలువచేసే ఇత్తడి కాగులు అదృశ్యమైనట్లు తెలుస్తున్నది.

బక్కొక్కటి 12 శేర్లకు పైగా ఉండికి యిత్తడి గుండిగలు 3, అంతకు కొంచెం తక్కువ సైజువి మరో 3, యిత్తడి గిన్నెలు 2 దొంగిలించబడ్డాయి.

గుడికి సహజ పుండగా, పనిన తాళాలు వేసినట్లుగా పురుగు ఈ దొంగతనం జరగడం అంటే ఇది ఇంటి దొంగల పనేనని ప్రజలు అనుకొంటున్నారు.

ఈ గుడిలో దొంగతనం జరగటం ఇదే ప్రథమంకాదనీ, వెండి గిన్నెలు దగ్గుమంచి, ఉత్సవానికి తెచ్చిన పెద్దపూమాళ్ళు లైట్ల వరకూ అనేక దొంగతనాలు జరిగినవనీ, ఆలయానికి పట్ట వగలు ఆఫీసు పంపా కూడా అపహరించబడినవనీ, వీటిని అరికట్టుటలో దేవస్థానం అధికారులు అలసత్వం కనబరుస్తున్నారనీ, అందువల్లనే పట్టపగలు కూడా నిర్భయంగా దోపిడి జరుగుతున్నవనీ ఈ సంఘటనలు యిలాగే కొనసాగితే గుడిలోని దేవునికి మాత్రం రక్షణ ఏమిటి అని ప్రశ్నలు వ్యక్తంచేస్తున్నారు.

ఐక్యఆర్థిక సమితి ప్రతినిధి మంత్రి మహమ్మద్ రియాద్ సెప్టెంబరు 10 న బెల్గ్రేడ్ నుండి మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

అక్టోబరు 4, 5 వ తేదీలలో

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రామేశ్వరరెడ్డి ఈవిధంగా ప్రకటిస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం అక్టోబరు 4, 5 తేదీలలో సమావేశమౌతుంది. ఈ సమావేశాలు, విశాలాంధ్ర సమ్యుక్తవేదిక పెంపుదల ఉద్యమాన్ని గురించిన సమితి నిర్ణయాలను అమలు జరుపుతున్న విధానాలను అంచనా వేయటానికి, ఆ కార్యక్రమాన్ని చురుకుగా సాగించటం సమావేశంలోని ప్రధాన వర్క్ నీడుంటాయి.

ఇంతవరకు జరిగిన ప్రజా సమీకరణ ఇతర ప్రచారంగా కార్యకలాపాలు కూడా చర్చింపబడుతవి.

సమావేశం వ్యవహారాలలో జరిగిన లోపాలేవీ సామంతానికి పూర్తి చేయాలి కాబట్టి సభ్యులందరు 4 వతేదీ ఉదయానికి తప్పక వచ్చి 9 గంటలకు సమావేశం ప్రారంభం కావటానికి తోడ్పడాలి.

3 వ తేదీ సాయంత్రానికి తమ పట్టణాల నుండి బయలు దేరడానికి వీలు కలగా చేసుకొనే విధంగా ఉండాలనే సూచనగా తెలియజేస్తున్నాము.

భూమిశిస్తు హెచ్చింపు బిల్లు

సెలెక్టుకమిటీ నివేదిక శాసనసభకుసమర్పణ

హైదరాబాద్, సెప్టెంబరు 11

భూమి శిస్తు హెచ్చింపు బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదికను రెవెన్యూ మంత్రి శ్రీ వి బి రాజు నేడు రాష్ట్ర శాసనసభకు సమర్పించారు

తెలంగాణా ప్రాంతంలో భూమి శిస్తు హెచ్చింపు లేదు విషయంలో మినహా మిగిలిన ప్రధానమైన విషయాలలో ఎట్టి మార్పులేదు. 1962 లో పన్ను రేటుపై 33 శాతం పెంచగా దానిని సెలెక్టు కమిటీ 30 శాతానికి తగ్గించింది.

మంత్రి ప్రకటన ముగిసిన తక్షణం ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు సి. హెచ్ రాజేశ్వరరావు, (కమ్యూ) టి. నాగిరెడ్డి (మార్క్సిస్టు) జి లక్ష్మన్న (స్వతంత్ర), కె. రత్న సభాపతి, వై. వెంకటరావు (డి. యస్) జె. మల్లారెడ్డి (పి.డి.ఎఫ్.) లు భిన్నాభిప్రాయ ప్రకటనను సమర్పించారు

నివేదికను తెలుగులోనికి తర్జుమా చేసే ఇబ్బందులనీ, సభ్యులు దర్శలో సవరణలు శ్రీయుతులు సి. హెచ్ సత్యనారాయణ (డి. యస్.) జి కనకయ్య (కమ్యూ) యస్. రామచంద్రరెడ్డి (మార్క్సిస్టు) తదితరులు కోరారు. ఉర్దూ ప్రతికూడా కావాలని శ్రీ అహ్మద్ హుస్సేన్ (మజీద్) కోరారు.

సెలెక్టు కమిటీ నివేదిక ఏకీ లోగడ ఎన్నడూ తెలుగులోనికి తర్జుమా చేయబడ లేదనీ, దానిని సరిచేస్తామని స్పీకర్ శ్రీ బుచ్చిరెడ్డి చెప్పారు.

గత శాసనసభ సమావేశం ముగియనున్న సమయంలో ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన భూమిశిస్తు హెచ్చింపు బిల్లు ప్రతిపక్షాల వలితంగా సెలెక్టు కమిటీకి సంబంధిన విషయం పాఠకులకు విదితమే.

ప్రవాదసాయిని చేరుతున్న మోతీనది

జైపూర్, సెప్టెంబరు 11

భరత్‌పూర్‌కు 2 మైళ్ళలోని మోతీనదిలో నీటిమట్టం 3.7 అడుగులకు పెరిగింది. అంటే ప్రమాద స్థాయికి 2 అంగుళాల తక్కువలో వుంది.

కాంటన్‌లో భీకర పోరాటం

కొనసాగింపు

మాస్కో రేడియో ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 11

మావో అనుకూలురకూ, ప్రతిపక్షీయులకూ మధ్య కాంటన్‌లో జరుగుతున్న పోరాటం కొనసాగుతున్నదని మాస్కో రేడియో నేడు తెలిపింది.

నగరం ఉత్తరభాగాన పోరాటం కేంద్రీకరించబడినదనీ, కొన్ని రోజులనుండి పోరాటం కొనసాగుతున్నదనీ, రెడ్‌గార్డులకు వ్యతిరేకంగా స్థానిక గారిసన్‌నుండి కొంత సైన్యంకూడా వచ్చినట్లు తెలియజేసింది.

తుపాకుల మరకుపాకుల మోటార్ కార్లుల శబ్దాలు రేయింబవళ్లు వినిపిస్తున్నట్లు కూడా ప్రకటించింది.

వియత్నాం యోధులకు కలకత్తాపౌరుల రక్తదానం

పశ్చిమ బెంగాల్ శాంతిసంఘం ప్రారంభించిన కొత్తఉద్యమం: ఉత్తర వియత్నాం కాన్సుల్ అధికారి కృతజ్ఞత

కలకత్తా, సెప్టెంబర్ 11

అఖిల భారత శాంతిసమితి పశ్చిమబెంగాల్ శాఖ నిన్న యిక్కడ వియత్నాం స్వాతంత్ర్యమోదులకోసం రక్తనిధి సేకరణ ఆరంభించింది.

ఈ ఉద్యమానికి న్యూఢిల్లీలోని వియత్నాం ప్రజాస్వామ్య రిపబ్లిక్ కాన్సుల్ సహాయాధికారి యస్. డి. సిన్ ప్రారంభోత్సవంచేశారు.

వివిధ తరగతులకు చెందిన 70 మంది ప్రజలు నిన్న రక్తదానం చేశారు.

సిన్ యీ ఉద్యమ నిర్వాహకులకు వియత్నాం ప్రజల తరపున కృతజ్ఞత తెలిపారు. భారత - ఉత్తర వియత్నాం ప్రజలు యీ ఉద్యమం ఫలితంగా రక్తబంధువులవుతున్నారు అని ఆయన అన్నారు.

ఈ ఉద్యమానికి అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ రిజెన్ సేన్, కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి రేణువక్రవర్తి, పలువురు పశ్చిమబెంగాల్ శాసనసభ్యులు హాజరయ్యారు.

వియత్నాం వారోత్సవం సందర్భంగా దక్షిణ కలకత్తాలో ఏర్పాటైన ఒక చోట యీ చిత్రప్రదర్శనను కూడా నిన్న చూచారు.

రాజధానిలో నిషేధాజ్ఞలను తక్షణం ఎత్తివేయాలి

ప్రతిపక్షపార్టీల నాయకుల సమావేశం డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 11

శాసనసభా సమావేశం కాలంలో అంటే నగరాలలో బహిరంగ సభలనూ, ప్రదర్శనలనూ నిషేధించటంపట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

అంటనగరాలలో విధించిన నిషేధ ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

నేడు రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకుల సమావేశం జరిగింది.

ఇది చాలా తీవ్రమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య. పరిపక్వ ప్రజాస్వామికేతర విధానాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం వ్యక్తం చేయడాన్ని ఆపివేయ చర్య, ప్రజాస్వామ్యం పేరుతో కేవలం పోలీసు రాజ్యాన్నే స్థాపించబడిందీ రాజధానిలో 15 వ తేదీన పెద్ద ప్రదర్శన జరపాలని ప్రతిపక్షపార్టీలు ప్రకటించిన ఈ దశలో నిషేధాజ్ఞలువిధించటం దారుణమనీ, క్రూరమైన విషయమనీ ప్రతిపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు.

శాసనసభ సమావేశం కాలంలో స్వామిక హక్కులను అణచేయుత్నం వలనగా ప్రయత్నించడం పట్ల వేదన విచారాన్ని ప్రకటించింది.

పాట్నా, సెప్టెంబరు

బీహార్ మాజీ కాంగ్రెస్ మంత్రుల నీతి దర్యాప్తుపై విచారణ జరిపేందుకు ఏర్పాటుచేయబడనున్న ఏకసభ్య కమిషన్ వ్యవహరించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకట్రామన్ ను అంగీకరించినట్లు, నేటి రాత్రి ఇక్కడ తెలిపబడింది.

ఈ విచారణగేమ్ పాట్నా, పర్‌పూర్, సమస్తిపూర్‌లలో జరిగిన పోలీసు కాల్పుల న్యాయవిచారణలు జరిపి బాధ్యతలను బీహార్ మంత్రివర్గంపై వేయాలని ప్రతిపక్షపార్టీలు ప్రకటించిన ఈ దశలో నిషేధాజ్ఞలువిధించటం దారుణమని ముఖ్యమంత్రి శ్రీ అలీ అహమ్మద్ పేర్కొన్నారు.

అస్సాంలో రైళ్ళు, బస్సులు బంద్

ఆహార కొరత, అధిక ధరలకు అసమ్మతిగా

వామపక్షాల పిలుపు మేరకు

గౌహతి, సెప్టెంబరు 11

ఆహార కొరత, అధిక ధరలకు నిరసనగా, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, ఆహార విధానాలకు అసమ్మతిగా కమ్యూనిస్టు పార్టీ, తదితర వామపక్ష పార్టీల పిలుపు మేరకు అస్సాంలో ఈరోజు బంద్ జరిగింది. సాధారణ కార్యక్రమాలన్నీ ఈ ఉద్యమం మూలంగా స్తంభించి పోయాయి

ఆహార ప్రదర్శనల ప్రదర్శనలు బైఠాయింపు సత్యాగ్రహాలు, పికెటింగ్‌ల కారణంగా రైళ్ళు, బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ఈశాన్య రైల్వేపండలం కేంద్ర కార్యాలయంతో సహా, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వ కార్యాలయాలకు ఉద్యోగులు ఎవ్వరూ హాజరు కాలేదు.

మెయిన్ పోస్టాఫీసు, ఇరిగేషన్ ఆఫీసు, డిప్యూటీ కమిషనర్ ఆఫీసులు నిర్మానుష్యంగా వున్నాయి.

గౌహతిలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దుకాణాలు, వ్యాపార సంస్థలు మూతబడినాయి.

మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆటంకాలేమీ సంభవించలేదు

జయపూర్ పరిసరాల్లో పోలీసు కాల్పులు

ఒకవ్యక్తి మృతి

జయపూర్, సెప్టెంబర్ 11

జయపూర్‌సమీప పరిసరాల్లో ఏర్పాటు అయిన పోలీసు స్టేషన్ వద్ద గుమిగూడిన ఒక పద్ద ప్రజా సమూహం మీద నిన్న పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

ప్రజాసమూహం తమ పైచేయి సమర్థనంచుకుని కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు.

ప్రభాకర చౌదరి ప్రభృతుల నిరవధిక నిరాహారదీక్ష

రాజమండ్రి పేపర్ మిల్స్ యజమానుల కార్మిక వ్యతిరేక చర్యలను నిరసిస్తూ

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, సెప్టెంబరు 11

కర్తలపై కడిపాడింపు పద్దతులనువిరమించాలనీ వారు కోరుతున్నారు

స్థానిక పేపర్ మిల్స్ యజమానులు 38 మంది కార్మికుల ఉద్యోగాలకు స్వస్తిచెబుతూ జారీచేసిన ఉత్తరువులను ఉపసంహరించుకోవాలనీ, కంట్రాక్టు కార్మికుల పద్ధతిని విరమించాలనీ డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి మిల్లు ఎదుట శ్రీయుతులు వై. వి. యస్ చలపతిరావు, పి. శ్రీనివాసరావు నేడిక్కడ నిర్వధికంగా నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీ ప్రభాకరచౌదరి యీ కార్మిక సంఘం అధ్యక్షులు కూడా. ప్యాక్టరీల చట్టానికి అనుగుణంగా పేపర్ మిల్లు వేతనాలను తమ అనుచరులకు వర్తింపజేయాలనీ యూనియన్ కార్యకలాపాలను నిర్బంధించకుండా కార్మికులకు ఎలాంటి హామీ యివ్వకుండా ఈ సమస్యలు పరిష్కరించాలనీ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. రామారావు ప్రకటించారు.

వేతన సంఘం సిఫారసులను రద్దుపరచాలి

8 యూనియన్‌లచే స్పీకర్‌కు మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఏకరూప వేతనసంఘం సిఫారసులను రద్దుచేయాలనీ, ఉద్యోగుల యూనియన్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధులతో ప్రత్యక్ష సంప్రదింపులు జరపటం ద్వారా వేతన స్కేళ్ళను స్థిరీకరించవలసనీ, ఇటీవల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు మంజూరుచేసిన అదనపు డి. ఎ. విషయంలోనూ చర్యలు జరపమనీ వివిధ ప్రభుత్వ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే 8 వర్కర్స్ యూనియన్‌లకు ప్రతినిధివర్గం నేడు శాసనసభ స్పీకరుకు మెమొరాండం సమర్పించారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కె. యల్. నరసింహారావు, యస్. ఇద్దరు ఉద్యోగుల యూనియన్, ప్రభుత్వ ప్రెస్ యూనియన్ వర్కర్స్, సి. తమ్మయ్య, డి. ఎర్రిక్షాపు, హైదరాబాద్, వ్యవసాయ క్షేత్ర ఉద్యోగుల యూనియన్‌ల ప్రతినిధులు వున్నారు.

మెమొరాండం ప్రభుత్వ ముఖ్యమంత్రికీ, సభ్యులందరికీ పంపే సమర్పించారు.

వేతన సంఘం సిఫారసులను శాసనసభ చేతో, రేపో తప్పించవలసిన్నది.

న్యూఢిల్లీ సెప్టెంబరు 10

ప్రధాని ఇందిరాగాంధీ ఈ రోజు రాష్ట్రపతి జాకీర్ హుసేన్‌ను కలుసుకొని, జాతీయ అంతర్జాతీయ రంగాలలో వస్తున్న పరిణామాలను వివరించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

డిసెంబరు నాటికి ఫోర్డ్ కంపెనీ నిర్మాణం పూర్తి

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, సెప్టెంబరు 11

రివిలిన్ పోర్ ప్రాజెక్టులో ఈ ఏడాది నవంబరు - డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ ఇందివిశాల్‌సిటీ మరో ముగ్గురు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఫోర్ కంపెనికి ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ వారి ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ రు. 100 లక్షలు అడ్వాన్సుగా ఇచ్చిందన్నారు.

ఫ్యాక్టరీ భవన నిర్మాణంలో దాదాపు 80 శాతం పని పూర్తి అయిందనీ, మిగతా పని త్వరలో పూర్తికావలదని భావించబడుతుందన్నారు.

టూర్‌మాంగ్ 12 యూనిట్లు, పోర్టీ షాప్‌లో 6 యూనిట్లు, ట్రేడ్ సెంటర్ షాపులో 1 యూనిట్ నెలకొల్పబడినదని చెప్పారు.

కంపెనీ కోసం ఆంధ్ర టెక్నికర్లు తగినంత మందిని చేర్చుకోనే ఏర్పాటుకూడా అడ్వాన్సు ఇవ్వబడ్డదే చేయబడినదన్నారు.

ఈ ప్రాజెక్టును ప్రయత్న రంగంలో నడపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే ఎవరికైనా అనుమతి జరిపేందుకు ఆసక్తిగల సంస్థలు ముందుకు వస్తారని 1967 జూన్‌కు ముందుగా కేంద్ర ప్రభుత్వం తెలిపిందని చెప్పారు

ఈ విధానాలన్నిట్లో ప్రైవేటు వ్యక్తులతో సంప్రదింపులు జరపటం అనవసరమని కేంద్రం యిచ్చిన సలహాతో రివిలిన్ పోర్ కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో నే నిర్మించవలసినదని ప్రభుత్వం అభిప్రాయపడినదని చెప్పారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల

(మరుసటి 5 వ పేజీలో)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల హెచ్చింపు డి. ఎ. చెల్లింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారసుల ప్రకారం పెంపుదలచేసిన డి. ఎ. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెల్లించాలన్నదాన్ని కేంద్రం నేడుప్రకటించింది.

ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 వరకు చెల్లింపవలసిన డి. ఎ. బకాయి ప్రావిడెంట్ ఫండ్‌లో డిపాజిట్ చేస్తారు.

సిక్కిం సరిహద్దులపై చైనా పిరంగికాల్పులు

కొద్దిమంది భారతగస్తీ సైనికులకు గాయాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

సిక్కిం సరిహద్దుల్లో నాథులావద్ద భారత గస్తీదళాలపై చైనా సైనికులు ఈరోజు తెల్లవారుఝామున రైఫిళ్ళు మరతుపాకులతో కాల్పులు జరిపారు తర్వాత సరిహద్దుమీదుగా పిరంగులు ప్రయోగించారు.

భారత గస్తీ సైనికులు తిరిగి కాల్పులు జరిపారు. ఇంతే పూర్తి వివరాలయితే అందలేదుగాని, కొంతమంది భారతీయ సైనికులు గాయపడినట్లు తెలుస్తోంది.

పొగమంచువల్ల అవరోధం ఏర్పడిన సమయమిదే. చైనా సైనికులు అధ్య అధ్య కాల్పులు జరుపుతూ వున్నారని, పిరంగిని అధికార వర్తమానంబట్టి తెలుస్తోంది.

గత కొంతకాలంగా నాథులావద్ద చైనా సైనికులు తవ్వించి దర్శలను వాడుకుంటున్నారు. సెప్టెంబరు 7 వ తేదీన భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చిన చైనా సైనికులు భారత గస్తీ జవానుల మధ్య ఘర్షణ జరిగింది.

సెప్టెంబరు 9 10 తేదీలలో తిరిగి చైనా సైనికులు సిక్కిం భూభాగంలోకి చొచ్చుకువచ్చారు. భారత సైనికులు హెచ్చరించినందున వెనక్కి వెళ్ళిపోయారు.

"భారత దేశంతో సిక్కిం ముడిపడి వుంది"

సిక్కిం రాజు వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

"భారతదేశంతో సిక్కిం సమాన ముడిపడివుంది"నని సిక్కిం రాజు పాల్‌డెన్ తొండుప్ నామ్‌గ్యాల్ నేడు పాలం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

"రాష్ట్రమేనా రక్షణ సంబంధాలు చూస్తే సన్నిహితంగా అనుసంధానమై వున్నాయి" అని ఆయన అన్నారు. తన 15 రోజుల భారత్ పర్యటన ముగించుకుని ఈరోజు గాంగ్‌టక్‌కు తిరిగి వెళుతున్నారు

మావో ముఖ్య రక్తదాహం

మాస్కో రేడియో విమర్శ

లండన్, సెప్టెంబరు

మావో అనుచరులు తమ ఎత్తుగడ ఎలాంటి విచారణ లేకుండా కాల్చివేస్తున్నారని నిన్న మాస్కో రేడియో ప్రకటించింది. క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని వాయువు సమీప ప్రాంతాలలో నివసిస్తున్న ఎలాంటి చర్యలకు ధారుణ్యం గురి అవుతున్నారని తెలియజేసింది.

పెకింగ్‌లోని అత్యున్నత న్యాయస్థానం, క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో ప్రత్యేక న్యాయస్థానాలను క్వాంగ్ తెకేడో పేరుతో వార్తను మాస్కోకేంద్రం ప్రకటించింది.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో మావో అనుచరులు ప్రత్యేక చట్టాలను చర్య తీసుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో మావో యుగ లక్షణాలు పోయి ప్రజాస్వామ్యం జరిగిస్తున్నది.

ప్రాంతీయ భాషల్లో విద్యాబోధన అనివార్యమని శ్రీ త్రిగుణసేన్

భాషాసమస్యను విశాలదృష్టితో చూడాలని వైస్ ఛాన్సలర్లకు ఇందిరాగాంధి సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

అత్యంత ఉద్రిక్తతకు దారి తీయగల 'భాషా సమస్యను' గురించి స్వేచ్ఛగానూ, నిర్మొహమాటంగానూ పరిశీలించి, ఆచరణ యోగ్యమయిన, నిర్మాణాత్మకమయిన పరిష్కారానికి సహాయపడవలసిందిగా విశ్వవిద్యాలయాల వైస్ - ఛాన్సలర్లను ప్రధాని ఇందిరాగాంధి ఈ రోజు కోరారు. ప్రాంతీయ భాషల్లో విద్యా బోధన అనివార్యమని విద్యామంత్రి త్రిగుణసేన్ ఈ సమావేశంలో ఉద్ఘాటించారు.

వైస్-ఛాన్సలర్లనుద్దేశించి ప్రసంగిస్తూ ఇందిరాగాంధి (ప్రారంభిస్తూ) ప్రభుత్వం తన విధానాలద్వారా కొంతమందికి వివక్షతను చూపుతోందనీ కొంతమందికి కష్టాలు కల్గించుతుందని భావించడం పొరపాటని, ఎన్నటికీ ప్రభుత్వం ఆ పని చేయదని అన్నారు.

దేశంలోని ఏ ప్రాంత ప్రజలూ తమ ప్రయోజనాలను త్యాగం చేస్తున్నామని భావించ నక్కర్లేదని చెప్పారు.

విశ్వవిద్యాలయాల స్థాయిలో బోధనాభాష వివయమై ప్రభుత్వ విధానం ఏమిటో ఇందిరాగాంధి ఈ సందర్భంలో చెప్పలేదు. మంత్రి వదనికి రాజీనామా చేసిన దానాకూ, ప్రభుత్వ విధానానికీ సుదర్గల వైరుధ్యం ఏమిటో వివరించలేదు.

ఏ విధానాన్ని మనం చేబట్టినా, తక్షణం ఎదురయ్యే అవరోధాలను అధిగమించే దృష్టితోగాక, దేశప్రజల్ని ఐక్యంచేసే విధానాన్ని, దూరదృష్టిగల విధానాన్ని చేపట్టాలని కోరారు.

ఇందిరగాంధి తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు "ప్రజల్ని ఐక్యపర్చే భావ అంటూ యిటీవల తరచు వినబడుతున్నది. మనం ఒకానొకభావలో ఐక్య నెత్తుకున్నాం. నిజానికి ఆ భావ మనదేశంలో మెజారిటీ ప్రజలకు రాదు. అందుకే మనం ఆ భావాన్ని తడువుకున్నందుకు మనల్ని అడ ఏకం చేస్తున్నదని భావిస్తాం. మన దేశప్రజల విషయంలో ఇది యథార్థం కాదు

అందువల్ల వైస్-ఛాన్సలర్లు ఈ సమస్యను విశాలదృష్టితో పరిశీలించాలి. విద్యా వేత్తలతో సంప్రదించకుండా ప్రభుత్వం నిర్ణయాలు చేస్తున్నదనే ఆరోపణ వాస్తవం కాదు."

త్రిగుణసేన్ ప్రసంగం

ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలనే విధానాన్ని ఆలోచనపద్ధతిలో అమలు జరపటం గాక, ఒక నిర్దిష్ట పథకం, కార్యక్రమం ప్రకారం అమలుజరపటానికి తాను యత్నిస్తున్నానని విద్యామంత్రి త్రిగుణసేన్ అన్నారు.

"ఇదే గనుక పొరపాటయితే, అది చేస్తున్నానని అంగీకరిస్తాను" అని ప్రకటించారు.

"ఇది కేవలం విద్యా విషయక సమస్య. ఉన్నత విద్యాభివృద్ధి దృష్టిలో పుంటుకు చేస్తున్న యత్నమయింది. రాజకీయాలతో దీనికి సమీపయంలేదు. ప్రభుత్వంకూడా ఇందుకు కటుబడి వుండటం సంతోషదాయకం. ఈ కార్యక్రమం అమలుకు అవసర మయిన వనరులు సమకూర్చటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

ప్రస్తుతం అన్ని విశ్వ విద్యాలయాలు ఇంగ్లీషులోనే విద్యాబోధన చేసుటంలేదు. మొత్తం70 విశ్వవిద్యాలయాల్లో 35విశ్వవిద్యాలయాలు ప్రాంతీయభాషల్లో పరీక్ష పత్రాలు వ్రాయడానికి అనుమతినిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల పాత్ర, శ్రద్ధాసక్తుల్ని బట్టి ఇది జరుగుతోంది. విద్యార్థులందరి పరిస్థితి ఎక్కువగావచ్చినదబోట్టి దేశభాషా ఇంగ్లీషుకు యిస్తున్న స్థానం అనుకలేకుండా పోగా ప్రాంతీయభాష ఆస్థానాన్ని ఆక్రమించుకున్నాయి. ఈ పరిణామం యింకా చురుగ్గా సాగుతోంది. ఇది అనివార్యమయిన పరిణామం. తప్పించుకోవటానికి వీలులేని పరిణామం.

చైనా సైనికులకు, ఖైదీలకు మధ్య పోరాటం

హాంకాంగ్, సెప్టెంబరు 10

హాంకాంగ్ సరిహద్దుకు ఉత్తరాన కొద్ది మైళ్ళ దూరంలో గల ఎల్లే స్టేషన్‌వద్ద తప్పించుకున్న వారిపోట్లు, ఖైదీలకు, సైనికులకు మధ్య జరుగుతున్న తీవ్ర పోరాటంలో కాంటన్ నుండి తరిగి వస్తున్న బస్సులో హాంకాంగ్ వాసులు గత శుక్రవారం రాత్రి తుపాకీ పేలినట్లు నేను స్థానికులైన ఎత్తికలు తెలియజేశాయి.

కాంటన్ నుండి తరిగి వస్తున్న హాంకాంగ్ వాసులలో తప్పించుకుని బయటపడ్డ ఒక స్త్రీ హాంకాంగ్ చేరుకున్నట్లు స్వతంత్ర పత్రిక మింగ్‌పావో తెలియజేసింది.

కాంటన్ కౌలూన్ రైల్వే మార్గంలో పేకింగ్ స్టేషన్‌పైన చైనా విప్లవ కారులనుండి తప్పించుకు వస్తున్న 100 మంది ఖైదీలు దాడి చేయడంతో, వారికి సైనికులకు మధ్య తీవ్ర పోరాటం జరిగినట్లు ఆ పత్రిక తెలియజేసింది.

తర్వాత ఆ బస్సు ఉత్తర చైనా - హాంకాంగ్ సరిహద్దుకు కి మైళ్ళలో వున్న పాత్‌బుట్ స్టేషన్‌కు వ్యాపించింది.

ఆ ఖైదీలు అక్కడ పెయ్యి దాటి కనుమరుగు 2000 మంది చైనా సైనికులను నిర్బంధించారు.

సభలు-సమావేశాలు

ఏలూరు ఫ్రాక్‌లాండ్ యూనిక్‌సిర్వంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం 14 వ తేదీ గురువారం సా. యస్. హైస్. ఎ. హాలులో జరుగుతుంది.

* * *

కరీంనగరం జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం మరియు సమితి సమావేశాలు సెప్టెంబర్ 25.26.27 తేదీలలో జరుగుతాయి. కరీంనగరం టౌనులో జరిగే యీ సమావేశాలకు రాష్ట్ర నాయకులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, బద్దం యెల్లారెడ్డి పాల్గొంటారు. 25.26 తేదీలలో కార్యవర్గం 27 వ తేదీన సమితి సమావేశాలు వుంటాయని సమ్మిళిత సకాలానికి ఎదుకోవాలని, జిల్లా కార్యదర్శి జాన వెంకట రామారావు కోరుతున్నారు.

* * *

తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం యీ నెల 14వ తేదీ సాయంకాలం 3½ గంటల నుండి తెనాలిపార్టీ ఆఫీసులో జరుగును. సమ్మిళితం తప్పని సరిగా పాల్గొనాలని కార్యదర్శి శ్రీ కోకం వెంకటేశ్వరరావుగారు కోరుతున్నారు.

* * *

తెనాలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ, ఇతర ముఖ్యకార్యకర్తల సమావేశం యీనెల 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెనాలిలో తాలూకా పార్టీ ఆఫీసులో జరుగును. సమ్మిళిత అభ్యర్థులు తప్పని సరిగా ఇదే నోటీసుగా భావించి సకాలమునకు రావలసిందిగా తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ భాగయ్య, జి. జోసఫ్ గారలు కోరుతున్నారు.

భారత్‌కు చైనా రిరుసన పత్రం

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 10

గత గురువారంనాడు చైనా - సిక్కిం సరిహద్దు ప్రాంతంలోని చైనా భూభాగంలోకి భారతీయులు చొచ్చుకొని వచ్చారనుటూ చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వానికి ఒక నిరసనపత్రం పంపింది.

భారత సైనికులు 60 మందికిపైగా నాథులా ప్రాంతం గుండా చైనా భూభాగంలో ప్రవేశించి మార్గ కందకాలను నిర్మించారని ఆ నిరసన పత్రంలో పేర్కొన్నారు.

సోవియట్ తటస్థత అభివృద్ధి నిరోధక దేశాలు ప్రారంభించిన చైనా వ్యతిరేక దర్యాలలో, భారత సైనికుల చర్య భాగమంటూ పెకింగ్ రేడియో తీవ్ర ప్రారంభించింది.

చైనా సిక్కిం సరిహద్దు ప్రాంతంలో గత గురువారంనాడు చైనీయులు ముందుకు వచ్చేయకు ప్రయత్నించగా, భారత సైనికులు మార్గకందకం నిర్మించి, సైనికులు ప్రయత్నాన్ని విఫల మొనర్చారని, ఈ సందర్భంగా చైనా సైనికులు తుపాకి పేల్చారని, అయితే ఎవరూ మరణించలేదని భారత రక్షణ మంత్రిత్వశాఖ గత శుక్రవారంనాడు ప్రకటించింది.

దర్శితాలూకాలో తీవ్ర కాటక పరిస్థితులు

పొల్లాచి, సెప్టెంబరు 5

నెల్లూరుజిల్లా దర్శి తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి సత్వర సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ సి. హెచ్. రామయ్య ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

ఈ తాలూకాలో వరుసగా మూడు సంవత్సరములు నుండి కరువు రాజ్యం విలయతాండవం చేస్తూవున్నది. ఈ సంవత్సరం కూడా సకాలంలో వర్షాలులేక అనావృష్టి పైన వేశారు. వర్షం, తొలకరి, కార్తె, ఆరుద్ర, మొదలగు, మొక్కపైన వర్షము లేక పంటలు మాడిపోతున్నవి. రాగులు తొన్నలు, బతకనాన్యములేక అమ్మకానికి, మూసాయి, ఎనిమిది నిర్జలపోన్నుల పరిమాణ కొనుక్కొని గంజి త్రాగవలసిన పరిస్థితి ఏర్పడింది.

తాలూకాలో కొన్ని ముఖ్య కేంద్రాలలో మాత్రమే నీళ్ళం కోటాలు యిచ్చి వస్తారు. ఒక్క తురిచేయలోనే పద్దెనిమిది కోటాలు యిచ్చారు. చుట్టుపట్ల ప్రజలు కురిచేయ చెళ్ళి డీలర్లను అడిగితే బ్లాకు మార్కెటు రేటుకే తనే యిస్తామనికిష్టపడుతున్నారు. కోటాలకు వచ్చిన నీళ్ళు మన్నీ, గుంటూరు జిల్లాకు తరలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ తాలూకాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద వచ్చే భూములు బాగా తక్కువ. సంవత్సరం క్రితం, ఒంగోలు నుండి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు వచ్చి అన్ని పిల్లలు తిరిగి, మీ గ్రామాల్లో బావులకు, బుంగెలకు కరెంటు యిస్తామని చెప్పి బావికి రూపాయి, బుంగెకి రూపాయల వంతున డిపాజిట్లు కట్టించుకుని వెళ్ళారు. ఇంతవరకు ఆ స్కీములు అమలుకోసం ఆలస్యం.

కాబట్టి ప్రభుత్వం తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, మైనర్ ఇరిగేషన్ పనులను విరివిగా ప్రారంభించాలి

ఒక్కొక్క గ్రామంలో ఎక్కువ సంఖ్యలో పస్తు బిక్షుకం కోసం తగ్గించి అన్ని గ్రామాలకు వర్తించుచున్నట్లుచేసి తద్వారా బ్లాకు మార్కెట్లో జరుగు అక్రమ లాభాలు అరికట్టాలి.

గొట్టేరు, బక్కేరు మొదలగు ఎత్తుపట్టులకు రక్షణ చేయాలి. సాగర్ కాలువ తవ్వకాలు త్వరలో కరువు సహాయం చేయాలి

తెలుగు సుంకేసుల, పేరాయిక ఎత్తుపట్టు విరివిగా నష్టపరిచేయాలి.

పై కోర్కెలు కార్యరూపకి ప్రభుత్వం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మోటారుబళ్ళపై పన్ను హెచ్చింపును అసమ్మతి

తిరువనంతపురం, సెప్టెంబరు 10

కేరళ రాష్ట్రంలో మోటారు వాహనాలపై పన్ను హెచ్చింపును రద్దు చేయాలనికోరుతూ కేరళ లారీ యజమానులు ఆగస్టు 1 నుండి తమ బండ్లను నిలుపు చేయుటకు నిర్ణయించారు. కేరళ లారీ యజమానుల కార్యవర్గం చేసిన ఈ నిర్ణయాన్ని అధ్యక్షులు శ్రీ మాధవన్ నాయర్ పత్రికలకు ప్రకటించారు.

కేరళలోని 10 వేల లారీలలో ఎక్కువ భాగం స్వంతదారులు చేతుల్లో ఉన్నదని ఆయన అన్నారు.

రాష్ట్రశాసనసభ ఇటీవల మోటారు వాహనాలపై గరిష్ట ఖరీదును పెంచుతూ చేసిన సవరణ వల్ల పాత సంవత్సరానికి 725 రూపాయల నుండి 1225 రూపాయలవరకు గరిష్టపరుగుంగా పెరిగిందనీ, సర్వాధికి 180 రూపాయలకు పెరిగిందనీ, భారత్‌లోని మోటారు బళ్ళపై ఇదే అత్యధికమైన సుంకమనీ ఆయన అన్నారు.

నెహ్రూ హామీ పాటించాలి' తమిళ అభిమాన విద్యార్థుల సంఘం తీర్మానం

మద్రాసు, సెప్టెంబరు 10

జాతీయ తమిళ అభిమాన విద్యార్థుల సంఘం సమావేశమై రాష్ట్రంలో విద్యా విద్యాలయాలలోనూ అన్ని స్థాయిలలోను తమిళభాషను రాష్ట్ర భాషగా చేయాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

హిందీకర భాషను బలవంతాన ప్రజలపై రుద్దరాదని ఇంతకుముందు కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం తమిళ భాషను కూడా ఇదే విధంగా రుద్దరాదని ఈ సంఘం కోరింది.

ఎడ్వార్డ్ కాయులు మాట్లాడుతూ, తాను తమిళుడ నని అంతమాత్రం చేత ఇంగ్లీషు హిందీలకు వ్యతిరేకులను కానని అన్నారు.

కొందరు ప్రసంగిస్తూ డి. యం. కె. నాయకులను విమర్శించారు. ఒక మహా కవుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పక్షే దాదాపు పరిష్కరించిన అనేక సమస్యలు పరిష్కరించ జరుగుతున్నవి.

చండీఘర్ పంజాబ్‌కు

పంజాబ్ అఖిలపక్షనాయకుల సదస్సు తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

పంజాబ్ అఖిలపక్ష నాయకుల సదస్సు నేడిక్కడ జరిగింది. చండీఘర్‌ను పంజాబ్‌కు చేర్చాలనీ, హర్యానా తన స్వంత ముఖ్య పట్టణాన్ని నిర్మించుకొనే నిమిత్తం కేంద్రం సహాయం చేయాలనీ సదస్సులో పాల్గొన్న నాయకులు కోరారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్, అకాలీ నాయకులు సంత్ ఫతేసింగ్‌లతో సహా 300 మంది నాయకులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఇక్కడ తత్వబంధమైన ఇతర ప్రాజెక్టులను పంజాబ్‌కు పునః పరిశీలించి కేటాయించాలని సదస్సులో తీర్మానించవలసివచ్చింది.

ఈ కోర్కెలను సాధించి తమకు జరుగుతున్న అన్యాయాలను అంతం చేసేందుకు పంజాబ్ ప్రజలు పరస్పరతో సమంతంకావాలని సదస్సు పిలుపునిచ్చింది

హానోయ్‌పై అమెరికన్ దాడి

వాషింగ్టన్, సెప్టెంబరు 10

ఉత్తర వియత్నాం రాజధాని నగరమైన హానోయ్ పరిసరాలపై అమెరికా విమానాలు నేడు బాంబుదాడి జరిపాయని తూర్పు జర్మనీ వార్తాసంస్థ ఎ. డి. యన్ ప్రకటించింది

అమెరికన్ బాంబర్ విమానాలు, గుంపులు గుంపులుగా, హానోయ్ నగరపరిధిలో పొచ్చుకొని వచ్చి బాంబులు వేశాయని తూర్పు జర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

ఉత్తరవియత్నాంలోని మిగ్ విమానాల కేంద్రంపైనా, ఒక విద్యుత్ కర్మాగారంపైనా తన విమానాలు బాంబులు వేశాయని, అమెరికా సైనికాధికారి ఒకరు సైగాన్‌లో ప్రకటించారు.

నిన్న సైనిక సందర్శనపై తన విమానాలు సిద్ధ ఎత్తున దాడులు జరిపినట్లు కూడా ఆయన చెప్పారు.

సోవియట్ విదేశాంగ మంత్రితో రెండవసారి ఈజిప్టు విదేశాంగమంత్రిభేటీ

మాస్కో, సెప్టెంబరు 10

ఒక వారంరోజులలోనే రెండవసారి సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ రియాద్ నేడు సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోను తూర్పు అరియా పరిస్థితులపై సంప్రతింపులు జరపడానికి కలుసుకున్నారు.

గ్రోమికోతో సెప్టెంబరు 6 న సమావేశమైన అనంతరం, మహమ్మద్ రియాద్ యుగోస్లావ్ అధికారులతో చర్చలు జరపడానికి బెల్గ్రేడ్‌కు వెళ్ళారు. ఆయన నిన్నరాత్రే తిరిగి ఇక్కడకువచ్చారు.

రెండు మూడు రోజుల్లో రియాద్ కైరో తిరిగి రావడానికి ముందు సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్‌ను కలుసుకోవచ్చునని కజక్తీ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

టూర్సు ఆసియా పై జరాన జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 18 న చర్చలను ప్రారంభించనున్నదు. అరబ్ రాష్ట్రాలదేశాలు ఆవలంబించవలసిన వైఖరిపై ఈ చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

అధికార భాషగా ఇంగ్లీషు

నాగా ప్రభుత్వ నిర్ణయం

గౌహతి, సెప్టెంబరు 10

నాగాభూమి ప్రభుత్వం అధికారభాషగాను పాఠశాలలలోను, కళాశాలలలోను నిరవధికంగా ఇంగ్లీషును కొనసాగిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లు యిక్కడ తెలియవచ్చింది.

ఇంగ్లీషు భాషను అధికార భాషగా ఆమోదించడంలో నాగాభూమి ప్రభుత్వమే మొదటిది

రుపీకేశ్ పిచ్చిత్తికి కుట్ర

(1 వ పేజీ తరువాయి)

శ్యమైపోయింది. తన చుండు కాయకు నెహ్రూ నృత్యార్థం 'జనహరిలో' అని పేరు పెట్టాడు.

ఈ ఎనిమిది నీరాలయం అంతర్జాతీయ రహస్యాల గుప్త వ్యాపారం ఒకరోజుకాదు వుంటుందని భావిస్తున్నారు. బహుశా ఇప్పటికీ అని మన దేశంలో తరలిపోయివుంటాయి.

రుపీకేశ్ ఫ్యాక్టరీ' అని చెప్పబడ్డ ఒకకర్మాగారానికి అమెరికా కొనుగోలుచేసిన ఒక రహస్యాల పైప్‌లైను వ్యాపారితో సన్నిహిత సంబంధం వుంది. ఆ వ్యాపారికి చెందిన కంపెనీల మందే దుపీకేశ్ అవసరమయిన ముడి సరుకులు అందజేయడం జరుగుతోంది. ఆ కంపెనీల కంటే తన్నువ్వ ధరకు యిస్తామన్న వారి పెనరను తిరస్కరించడం జరుగుతున్నది.

రుపీకేశ్ ఫ్యాక్టరీకి అవసరమయిన విడిభాగాలను దిగుమతిచేసే కంపెనీలోనూ అమెరికా వ్యాపారికి సన్నిహిత సంబంధం వున్నది. దిగుమతి చేసిన ఈ సంస్థ నగరంలో తనకు యిచ్చిన చిరునామా నందున 'రెడ్ రేజ్' పనిచేస్తుంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి అటంకం కలుగుతున్నది

ఈ కుంభకోణం గురించి గూఢచారులు సమగ్ర దర్యాప్తుకు ఆదేశాలు తగిలినదే లక్ష్యంతో, ఫ్యాక్టరీ నిల్చుంటిని. పెద్ద ఎత్తున బట్టీలు చేశారు.

అరబ్ దేశాలకు సోవియట్ తోడ్పడలేదనడం అసందర్భం

ఆఫ్రో ఆసియా సంఘీభావ సమితి సింహళ సభలో శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరణ

కొలంబో, సెప్టెంబరు 11

ఇజ్రాయిల్‌కు అరబ్బు దేశాలకూ సంబంధించిన సంఘర్షణలో సోవియట్ యూనియన్ అరబ్బులను ఆదుకోలేదనే ఆరోపణ నిరాధారం అని భారత మాజీ రక్షణ మంత్రి నిన్న యిక్కడ స్పష్టీకరించారు

ఆఫ్రో ఆసియా సంఘీభావ సమితి సింహళ కమిటీ అధ్యక్షుడు యీ సభ జరిపింది.

అరబ్బు దేశాలు అతిథి రాజ్యాలు. అవి మేము కూటమికి కట్టుబడిన దేశాలుకావు కాగా సోవియట్ యూనియన్ వాటికి అన్యాయం చేసిందనే సమస్యకాని, వాటిని ఆదుకోలేదనే సమస్యగాని ఉత్పన్నమవదు అని శ్రీ మీనన్ చెప్పారు.

అంతేగాక అరబ్-ఇజ్రాయిల్ సంఘర్షణ పునరుద్ధరించుటానికి అమెరికా - సోవియట్ యూనియన్‌లు తలపడితే మూడో ప్రపంచ యుద్ధం వచ్చేస్తుందని ఆయన అన్నారు.

ప్రపంచంలోని వివిధ భాగాలలో కొత్త మూలాల్లో సామ్రాజ్యాలు తలెత్తుతున్నవి. సామ్రాజ్యాలను గతించి పోవాలనుకోవడం సరికాదు. చిన్నవాటిలో నుండి అన్నిదేశాలు, పాలా సోవియట్‌వలే ప్రజాస్వామ్యం నమ్మి రించేయకు కృషి చేయాలి వర్గమారదేశాల అనుకున్నవన్నీ తన ప్రజాస్వామ్యానికి లోబడుచు కొనాలని సామ్యవాద దేశాలు నాన్ తంటాలు పడుతున్నవని అని ఆయన హెచ్చరించారు.

సింహళ మాజీ ప్రధాని శ్రీయుతశ్రీమావో బండారా నాయకే తో నవి వివరణలను ఎందిన అనేకమంది సింహళ ప్రముఖులు యీ సభలో పాల్గొంటున్నారు.

భరత్ షాక్‌కు ఇంధనపరవదెబ్బ

జైపూర్, సెప్టెంబరు 10

రాజస్థాన్‌లోని జోధపూర్ నగరానికి పరవ ప్రమాదం ఇంకా తొలగి పోలేదు. మోతీపరువులో నీటిమట్టం నేటికూ 9.5 అడుగులుంది. ప్రమాదస్థాయికి 6 అంగుళాలు మాత్రమే తక్కువ.

పైన్యం, పోలీసు బలగాలు చెందిన మిన్నూలుమంది ఉద్యోగులు పరవనివారణ చర్యలు చేపట్టారు.

జోధపూర్‌లోని పారిశ్రామిక కేంద్రాలలో కూడా నీరు ఇంకా ప్రవహిస్తూనే ఉంది.

బెంగాల్ లో

కాంట్రై నాదర్ సబ్‌డివిజన్లోని పరవ ప్రమాదాన్ని పరిశీలించేందుకై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ ఏ. సి. ఘోష్, సుధీన్ కుండూ గారలు ఆ ప్రాంతాలను పరిశీలించారు. కుండూ గారలు తరువాత పరవ ప్రాంతాలలో పర్యటిస్తారు.

కాంట్రైలోని తెరుకు వంతెన భూమి ఇప్పటికీ పరవ నీటిలో మునిగి ఉంది. ఆ ప్రాంతంలో ఎర్రబడింది ఏ. యస్. ఏ. పార్లమెంటు సభ్యులు శ్రీ నవనీత్ సుహా అన్నారు.

అలహాబాద్

అలహాబాద్ నగరంలో గంగా, యమునా నదులలో పరవ ఉధృతం నేడు తగ్గుముఖం పట్టింది.

ఉ. ప్రదేశ్ మంత్రులు ప్రభుదాయాళ్ నిగమ్, క్యాంబాల్ నూదన్ గారలు పరవ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. సహాయ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా జరిపిస్తున్నారు.

ప్రభుత్వం పరవబాధితులకు 75 వేల రూపాయలు సంతాపం చేసింది అలహాబాద్ డివిజన్ కమిషనర్ శ్రీ జుక్లా అన్నారు.

హిందీ ఫిల్ముల నిషేధం

అన్నాడురై వివరణ

మద్రాసు, సెప్టెంబరు 10

తమిళనాడులో హిందీ చలనచిత్రాల ప్రవేశానికి తాను ఆమోదించినట్లు వచ్చిన వార్త పూర్తిగా తప్పని. ఆ విషయంపై తన ఆలోచన ధోరణి పూర్తిగా విరుద్ధమని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

హిందీచిత్రాలను గురించి నేను పత్రికల వారితో అన్నమాటలను తిరుచునాపల్లి విలేకరి పూర్తిగా వక్రీకరించి వంపారు అని శ్రీ అన్నాదురై తన ప్రకటనలో తెలియజేశారు.

"హిందీ చిత్రాలను గురించి విద్యార్థులు ఒక తీర్మానాన్ని ఆమోదించిన విషయాన్ని పత్రికా విలేకరులు నా దృష్టికి తీసుకొని వచ్చారు. ఆ వార్తను నేనుకూడా చూశాను అన్నాను. ఆ విషయంపై అంతకన్నా నేనేమి చెప్పలేదు. నిజానికి ఈ విషయంపైనా, ఇంకను సంబంధించిన సమస్యలపైన విద్యార్థులతో సమావేశమై చర్చించాలని అనుకున్నాను" అని ఆయన తన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అదనపు భూమి శిస్తు బిల్లుపై చర్చ

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో

హైదరాబాద్, సెప్టెంబరు 10

రేపు ప్రారంభం కానున్న ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు సమర్పించనున్న అదనపు భూ శిస్తు బిల్లు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు సమావేశమై చర్చించి కొన్ని సవరణలు సూచించింది.

బిల్లులోని అంశాలను కార్యవర్గం పరిశీలించి అభిప్రాయపడినదని ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పత్రికలవారికి చెప్పారు. కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ యిక ఆ బిల్లు వ్యతిరేకించబోదని తెలియజేశారు.

బిల్లు తుదిరూపం యిచ్చేటప్పుడు వ్యవసాయదారుల న్యాయమైన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటానని వ్యవసాయం లేని భూములపై శిస్తు తగ్గించడానికి కృషి చేస్తానని ప్రభుత్వం వారికి చెప్పారు. ఇంకా సౌకర్యాలు కలుగజేసే విషయం ఆలోచిస్తానని కూడా ముఖ్యమంత్రి యాదవ ప్రాయంగా తెలియజేశారట.

సూనెక్ మిషన్ ఉద్యోగుల సమ్మె తప్పదా?

హైదరాబాద్, సెప్టెంబరు 10

యూనియన్ యిచ్చిన సమ్మె నోటీసు సెప్టెంబరు 12 నుండి మొదలు. సమ్మెకాలపు పూర్ణ కమిషన్ ఉద్యోగులకు పరిష్కార సమ్మెకు దిగవలసి వస్తున్నదని కమిషన్ ఉద్యోగుల ఉద్యోగ సభ అధ్యక్షుడు శ్రీ నరసిం మోహన్ నిన్న ఇక్కడ చెప్పారు. కార్మికులు ఇప్పటికీ లేమిలో తమకు కొంతమేరకు వివారణ జరిపించాలని కోరుతూ ఆయన పత్రికాప్రకటన. రవాణాశాఖ మంత్రిత్వ శాఖకు టెలిగ్రామ్ పంపారు.

ఆరోక్ పెరూ నుండి తరచు అందిన ఉత్తరాన్ని ఆయన చదివి వినిపిస్తూ సమ్మె చేయకూడదని చేయకోవాలని ఆయన కోరినట్లు తెలియజేశారు. మేము 28 నూనాలు ఎక్కువ మూడాం వివాదాన్ని కాంతి ముఖంగా పరిష్కరించాలని ప్రభుత్వం చేయకపోతే ప్రభుత్వం చేయకపోతే అని శ్రీ నరసిం మోహన్ చెప్పారు.

నానక్ సాగర్ డామ్ ప్రమాదంలో 50 మంది మృతి

యు. పి. టీహార్‌లలో వేలాది గ్రామాల ముంపు

లక్నో, సెప్టెంబరు 10

గత శుక్రవారంనాడు బ్రద్దలైన నానక్ సాగర్ డామ్ పరవలలో చిక్కుకొని కనీసం 27 గ్రామాలలోని 50 మంది ప్రజలు మరణించారు. ఈ రోజు ఇక్కడకు వచ్చిన అధికార వార్తలు తెలుపుతున్నాయి. అనధికార వార్తల ప్రకారం కనీసం 100 మంది చనిపోయి వుంటారు. తీవ్రమైన పరవలకు గురయిన నైనిటాల్ జిల్లాలోని 32 గ్రామాలు నామరూపు కోల్పోయాయి. ఆ గ్రామాల ప్రజల పరిస్థితి ఏమయ్యారో తెలియదు.

రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ బాబ్రీదేవ్ ప్రసాద్ సిన్హా, నీటిపారుదల కార్యదర్శి ఎస్. పి. భట్నాగర్‌తోకూడి పరోజు పరవ ప్రాంతాలను విమానంలోనుండి పరిశీలించారు. పర్యటనానంతరం ఆయన పి. టి. ఐ. విలేకరులతో మాట్లాడుతూ పరవకు గురైన ప్రాంతాలలో పరిస్థితి చాలా వెగంగా యథాస్థితికి చేయకపోతున్నదనీ, దాదాపు గండి భాగంలో పరిస్థితి మెరుగు కనబడ్డాయనీ, నీళ్ళు ఏమీ లేవనీ చెప్పారు. కంగారు పడిపోకు అని సూచించారు. పరవ ప్రాంతాన్ని విమానంలోనూ, కొంత భాగాన్ని రోడ్డు ద్వారానూ పరిశీలించారు.

శ్రీ ప్రసాద్ అభిప్రాయం ప్రకారం పరిస్థితి అట్టడుగుకి పోయి ప్రమాదం జరగలేదు. డామ్ ముందుభాగంలో నున్న రాష్ట్రప్రభుత్వ చేతల కేంద్రం నుండి వేలాది జనులు చేరుకు ఈ పరవలలో కొట్టుకుపోయారు.

పరవబాధిత ప్రాంతాల ప్రస్తుతపరిస్థితి

డామ్‌దగ్గర జనులు చేరే 'డిపో' నది నీటిమట్టం పరిధిలో వున్న ప్రాంతంలో క్రమంగా తగ్గిపోతున్నది. షాజహాన్‌పూర్ ప్రాంతంలో 'గ్రారో' అనబడే నదినీటిమట్టం 1.5 అడుగులు పెరిగి ఇంతవరకూ గట్టు తెగి ప్రవహించటంలేదు. నైనిటాల్ జిల్లా మజిస్ట్రేట్ శ్రీ ఆర్. వెంకట నారాయణ్ గ్రామాలకు తిరిగి రక్షణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని శ్రీ ప్రసాద్ తెలియజేశారు. కొన్ని ఈ రోజు. మూడవ రోజు నాటి పరిస్థితి ఆశాజనకాలను విమానం నుండి జారవిడిచారు.

పరవ ప్రాంతంలో డాక్టర్ కె. యల్. రావు పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

కేంద్ర నీటి పారుదల, విద్యుత్ శాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు డామ్‌ను పరిశీలించి వచ్చారు. వచ్చారాలకి ముందు డామ్ పటిష్టత పరిశీలించడానికి పొరుగు రాష్ట్రాలలో ఉన్న పథకాలు 'ఒక డామ్ రక్షణ పథకాన్ని' తయారు చేయడం గురించి తాను ఆలోచించారు' శ్రీ రావు పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

డామ్ ముప్పు తప్పుకోలేదు లోపాలు లేవని, కాపాడాయినప్పటికీ పరవనీటి జాడకి ఇంకా కొన్ని అడుగులు ఎక్కువగా చేరుతుంది. ఎక్కడికి డామ్ ముందు భాగంలో ఉన్నవారు గేటు మీద నుండి ఆయన పరిశీలించారు. పురాణి లోయలనే ఈ ప్రమాదం జరిగింది అని శ్రీ రావు అన్నారు.

అధికారుల నిర్లక్ష్య ఫలితమే డామ్ ప్రమాదం

డామ్‌వద్ద చేరిన అనేకమంది ప్రజలు, డామ్ అధికారులు పనులు కనబడకపోవటంతో తమ దర్శనాలకోసం, నిర్లక్ష్యం వహించడం వల్లనే ప్రమాదం సంభవించిందని, డాక్టర్ రావుగారితో డామ్‌ను పరిశీలించిన అధ

విశాలాంధ్ర

బెదిరింపు, లాలింపు

జింటనగరాలలో సెప్టెంబరు 11 నుండి 17 వరకు ప్రదర్శనలు, సభలపై నిషేధం.

భూమిశిస్తు వ్యతిరేక ప్రదర్శనలపై ఇది ప్రభుత్వ బెదిరింపు.

ప్రతిపక్షాలు వాస్తవిక దృష్టి ప్రదర్శిస్తే, భూమిశిస్తు బిల్లుపై మినహాయింపులు సాధ్యమని అసెంబ్లీ సభలో ముఖ్యమంత్రి ప్రకటన ఇది లాలింపు

కాంగ్రెసు ప్రభుత్వాలు ఇంతకాలంగా పరిపాలిస్తున్నతీరే ఇంత ఒక వైపున బలప్రదర్శన మరొక వైపున ఏవో సౌకర్యాల పేరుతో ప్రతిపక్షాలలో చీలికలు కల్పించేందుకు యత్నం

భూమిశిస్తు పెంపుదల పట్ల రాష్ట్ర రైతాంగంలో తీవ్ర అసంతృప్తిజ్వాలలు రగులుతున్నాయి అశాస్త్రీయమైన ఈ విధానం పూర్తిగా రద్దు అయ్యేవరకు రైతాంగం, విశ్రమించజాలదు నిషేధాజ్ఞలకు ఆంక్షలకు, భయపడబోదు

సుప్రీంకోర్టు ఉత్తర్వును రాష్ట్రప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు భూమిశిస్తు పద్ధతినే రద్దుచేయాలని చేస్తున్న యోచన ముఖ్యమంత్రికి నచ్చబంలేదు. 'మాకు సంఖ్యాబలమున్నది' అనే ధీమా ఒక్కటే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాటలలో, వ్యాఖ్యలలో ద్యోతకమౌతున్నది.

తెచ్చిపెట్టుకున్న ఈ గాంభీర్యాన్ని బద్దలుచేయాల్సిన బాధ్యత ఆంధ్రప్రజానీకంపై వుంది

ప్రజావాణి శాసనసభ ఎదుట వినిపించకుండా ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఖండిస్తున్నాం ఈ ఆజ్ఞలేవీ భూమిశిస్తు వ్యతిరేక ఉద్యమ వ్యాప్తిని, తీవ్రతను తగ్గించలేవని ప్రభుత్వానికి స్పష్టం చేయదలచుకున్నాము.

వరదల బీభత్సం

అనావృష్టి, అతివృష్టి; భారతదేశంలో ఇదొక నిత్యకృత్యం అయిపోయింది

బీహారులో, ఉత్తరప్రదేశ్ ప్రాంతాల్లో ఈ సంవత్సరం ఎన్నడూ లేనంత తీవ్ర క్షామం సంభవించి అనేకులు ఆకలితో మరణించారు దేశ ప్రజలందరూ సకాలంలో ఆదుకున్నందున, బీహారు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసేతర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకున్నందున ఆ ప్రమాదం దాటిపోయింది

ఇప్పుడు రాజస్థాన్, గుజరాత్, యు పి బీహారు ఒరిస్సాల వరకు ఉత్తరాదిలో అనేక నదులు పొంగి లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అనేకులు మరణించారు. వేలాది ఎకరాల పంట నీట మునిగి నష్టపడే స్థితిలో ఉంది

ప్రభుత్వం ఎప్పుడు వరదలు వస్తే అప్పుడు వరద సహాయ కార్యక్రమాలు ప్రారంభించడం తప్పితే శాశ్వతంగా వరద నిరోధక చర్యలు తీసుకోవడంలో విఫలమవడమే ఏటేటా ఇంత విపరీత నష్టాలకు కారణం అనేక బాధలకు ప్రజలు గురికావలసివస్తున్నది

అనావృష్టి కరువులు సంభవించినపుడు కరువు నివారణ కార్యక్రమాలంటూ తాత్కాలిక చర్యలతో ప్రజల కళ్ళు నీళ్ళు తుడవటం బ్రిటిష్ పరిపాలనా కాలంనుండి వస్తున్న దున్నంపదాయం యీ విధంగా కరువు నివారణ పనులకు ఖర్చుపెట్టిన డబ్బు మొత్తం చూసుకుంటే ఇప్పటికి అనేక కోట్ల రూపాయలుంటుంది. ఈ మొత్తాన్నే శాశ్వత కరవు నివారణ కార్యక్రమాలకు వినియోగించి ఉంటే కరువు రాక్షసిని ఏనాడో పారద్రోలడం సాధ్యమై ఉండేది

అదే విధంగా వరద నిరోధక శాశ్వత చర్యల విషయంలో కూడా ప్రభుత్వం ఇటువంటి హ్రస్వ దృష్టినే అవలంబించుతూంది ఆంధ్రకు ఈ యేడు అధిక వర్షాలు లేవుగనుక ఇంతవరకు వరదల బెడద సంభవించలేదు కాని ఏటేటా కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాల్లో ఏరులు మురుగు కాల్వలు. నదులకు పొంగి పంటలు విపరీతంగా నష్టపడటం జరుగుతుంది ఈ రెండు డెల్టా ప్రాంతాలకు తోడు యిప్పుడు నాగార్జునసాగర్ ఆయకట్టు రాగుబడిరోకి రావడంతో అక్కడకూడా మురుగు కాల్వలను సక్రమంగా నిర్మించవలసిన అవసరం ఏర్పడుతూంది.

ఆంధ్రప్రదేశ్ మురుగునీటి పారుదల సౌకర్యాల దన్యాపు కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన మిత్రా కమిటీ రు 15 కోట్ల ఖర్చుకాగల వివిధ పథకాలను రూపొందించింది అందులో ఉప్పు టేరు ఎర్రకాల్వ, కొల్లేరు, బుడమేరు రొంపేరు, పుష్పువాగు మున్నగు మురుగు కాల్వల వరద నిరోధక పథకాలున్నాయి కాని ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాలను అమలు జరపడానికి శ్రద్ధ చూపడంలేదు.

ఇటి అలక్ష్య భావం ఫలితంగానే ఏటా వరదల బీభత్సం దేశానికితప్పడంలేదు ప్రాణుల నిర్మాణంద్వారా ఏర్పడిన సాగునీటి వనరులు. కాల్వలను సకాలంలో త్రవ్వని ఫలితంగా ఒక వైపున వ్యర్థంగా పడివుంటే మరొక వైపున వరదల నిరోధక కార్యక్రమం మురుగునీటి పారుదల సౌకర్యం సక్రమంగాలేక పంటలు నష్టపడటం జరుగుతోంది ఈ విపరీత పరిస్థితి దశాబ్దాల తరబడి ఇలా కొనసాగడం క్షంతవ్యం కాదు

ఉత్తరాదిన సంభవించిన వరదలలో నష్టపడిన వారికి సత్వరం సహాయంచేసే బాధ్యత అయా రాష్ట్ర ప్రభుత్వాలకే వదలక కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తున సహాయం చేయడం అవసరం

అంతకంటే ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరదల నిరోధక శాశ్వత కార్యక్రమాలను సత్వరం ప్రారంభించడం ముఖ్యం

1964 ఫిబ్రవరి - మార్చిలో

లక్షా యాభైవేల మంది పాల్గొన్న అధిక శిస్తు వ్యతిరేక సత్యాగ్రహం

రైతులు అదనపు శిస్తు విధింపును వ్యతిరేకించలేదన్న ఆంధ్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికిదే జవాబు

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి దివిసీమ సహకార వ్యవసాయ పథకాన్ని ప్రారంభిస్తూ 1963 లో భూమిశిస్తు పట్టాన్ని రైతాంగం వ్యతిరేకించలేదని ఒక పెద్ద అబద్ధం ఆడారు. నేరుగాకాదు వారు శిస్తుభారం వహించడానికి సంసిద్ధంగానే ఉన్నారని, కాని ప్రతిపక్షాలు దీనిని ఒక రాజకీయ సమస్యగా చేస్తున్నాయని అన్నారు.

ప్రజల ధారణాశక్తి గురించి ముఖ్యమంత్రి పర్యాయ అంచనా అంత గొప్పగా ఉన్నందుకు వారిని అభినందించక తప్పదు.

1962 లో శాసనసభ అనాటి అధికశిస్తు బిలును పర్యిందుకున్నప్పుడు 4 లక్షల 60 వేల సంతకాలతో మోదిన మహజరును తీసుకొని సుమారు 20 వేలమంది శాసనసభ ఎదుట ప్రహ్మాండమైన నిరసన ప్రదర్శన జరిపారు. ముఖ్యమంత్రి మర్చిపోయారా?

ఈబిల్లును ఉపసంహరించకపోతే రాష్ట్రవ్యాపిత సత్యాగ్రహం చేయవలసి వస్తుందని అఖిలపక్ష కార్యాచరణ సమితి హెచ్చరించింది. అనాడు చైనాదాడి ప్రమాదం సంభవించడంతో ప్రత్యక్ష కార్యాచరణ అప్పటికి విరమించబడింది. ప్రభుత్వం కూడా కొంత వెనుకకు వచ్చి సవరణ చట్టం రూపంలో కొంత భారాన్ని తగ్గించింది. కాని ప్రధానమైన హెచ్చింపు అలేవిధంగా కొనసాగిపోయింది.

1963 అంతా ఈ అదనపుశిస్తు రద్దుచేయాలని ఆందోళన జరుగుతూనే వచ్చింది. కాని ప్రభుత్వం ఈ ప్రజాందోళనను పెడచెవిని పెట్టినందున 1964 ఫిబ్రవరి 3 వ తేదీ నుండి రాష్ట్రమంతటా ప్రముఖ కార్యాలయాలముందు రైతు కూలీల సత్యాగ్రహం ప్రారంభమయింది.

అదనపు శిస్తును రద్దు చేయాలనీ, బంజరును సంపాదనీ రెండు ప్రధాన నినాదాలతో ప్రారంభమైన ఈ సత్యాగ్రహోద్యమం అనతికాలంలోనే రాష్ట్ర మంతటా కార్చిచ్చులా వ్యాపించింది. అన్ని జిల్లా తాలూకా కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనప్రదర్శనలు జరిగాయి.

స్త్రీలు, పురుషులు, రైతులు, కూలీలు గ్రామాల గ్రామాలకు పూరేగింపులుగా తరలి వచ్చి ప్రభుత్వ కార్యాలయాలవద్ద శాంతియుతంగా పికెటింగు చేయసాగారు.

తొలి జట్లు

పికెటింగ్ ప్రారంభించడానికి ముందు సత్యాగ్రహులు ప్రభుత్వరెవిన్యూఅధికారులకు నోటీసులు జారీ చేశారు. భువనగిరి, కరీంనగర్, దేవరకొండ, నూజివీడు, శ్రీకాకుళం, పోంపేట పాలకొండ, పీలువల్లి, పార్వతీపురం, వరంగల్ జనగాం, జహీరాబాద్, నర్సాపూర్, సంగారెడ్డి, సిద్దిపేట, అనంతపురం, జమ్మి, కడప, ప్రొద్దుటూరు, రాయదోటి తదితర కేంద్రాలలో తొలి సత్యాగ్రహజట్లు ఉద్యమంలోకి దూకాయి

అదనపుశిస్తు విధింపును సహించక మరి, ఈ ఉద్యమం నడుపుతున్న వారికి దేశభక్తిలేదనీ, సత్యాగ్రహం ముందు రోజున ఒక ప్రకటనచేసింది. "15 మాసాలు వెచిచూశాం, అయినా ప్రభుత్వం ఏమీ ధారపచేయలేదు. అందుచే ఇక ఉద్యమం ప్రారంభిస్తాం" అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను జరిగిన అఖిలపక్ష కమిటీసమావేశం యిచ్చింది. దేశభక్తిలో తామువారికి తీసిపోయిని భావం అక్కడ యిచ్చి అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రంలోనూ సంయుక్త ప్రతిపక్షకమ్యూనిస్టు పార్టీ, నేషనల్ డెమొక్రాట్స్ పి.ఎస్.పి. ఎస్.ఎస్.పి. రిపబ్లికన్ తదితర పక్షాలు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, యువజనసంఘం మున్నగు అనేక పక్షాల ఆందోళనలతో ఉద్యమం ఉధృతం చేసుకుంటూ ముందుకు సాగింది.

కాంగ్రెస్ పునాదులు కదిలిపోయాయి

గ్రామాలకు, గ్రామాలు స్త్రీలు, పురుషులు బట్టకట్టుకొని తీర్థప్రజలవలే పికెటింగులో అలాగా అడుగులవద్ద సత్యాగ్రహానికి కదలి వస్తూంటే ఆంధ్రప్రదేశ్ లో జాతీయోద్యమం నాటి సంరంభం గుర్తుకు వచ్చింది 1930-32 సత్యాగ్రహాన్ని ఈ పోరాటం పోలివుందని అనేకమంది వృద్ధ కాంగ్రెస్ వాదులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

చివరకు ఈ సత్యాగ్రహోద్యమంలో కాంగ్రెస్ లోని వర్గాలు కూడా వచ్చి చేరడంతో ఆంధ్రలో కాంగ్రెస్ పునాదులు కూడా కదిలిపోనారంభించాయి.

సూర్యాపేట, తాడేపల్లిగూడెం, భీమవరం, రాజోలు, నల్లగొండ, సూజివీడు తదితర అనేక ప్రాంతాలలో కాంగ్రెస్‌వాదులే దళాలుగా ఏర్పడి తాలూకా ఆఫీసులవద్ద పికెటింగులు జరిపారు.

తాడేపల్లిగూడెంలో గాంధీజీ నాయకత్వ, రాష్ట్రంలో తొలిసారిగా అందరూ కాంగ్రెస్‌వాదులే గల దళం 1964 ఫిబ్రవరి 3వ తేదీన సత్యాగ్రహం చేసింది

సూర్యాపేటలో అనాటి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రామచంద్రారెడ్డి నాయకత్వాన కాంగ్రెస్‌వాదులు సత్యాగ్రహం ప్రారంభించారు.

ఇదేవిధంగా మిగిలినచోట్లకూడా కాంగ్రెస్ వాదులు, స్త్రీలు తండోపతండాలుగా ఉద్యమంలో పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట

ఫిబ్రవరి 12వ తేదీకి ఉద్యమం ఉధృతాయి నందుకుంది. హైదరాబాద్‌లో రాష్ట్ర సెక్రటేరియట్ వద్ద అఖిలపక్ష కార్యాచరణకమిటీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, 10వ తేదీన, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై.వి. కృష్ణారావు 12వ తేదీన సత్యాగ్రహం చేశారు. ఈ పికెటింగుల ముందు హైదరాబాద్‌లో నగరవీధులలో అపూర్వమైన ప్రదర్శనలు జరిగాయి.

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో సత్యాగ్రహోద్యమం రాష్ట్రానికంతకూ ఎంతో ఆదర్శప్రాయంగా జరిగింది. నిజమైన ప్రజాతన్త్రయంలా సాగింది. సత్యాగ్రహులు గ్రామాలనుండి బయలుదేరి వస్తుంటే ఒక గ్రామంవారు మరొక గ్రామం వరకు పూరేగింపుగా వెళ్ళడాలతో సాగనంపేవారు. స్త్రీలు మంగళహారతులు యిచ్చేవారు. ప్రజలు విరాళాలు యిచ్చేవారు. గ్రామానికొక సత్యాగ్రహాని ఆధ్వర్యంలో కదిలివెళ్ళారు.

ఫిబ్రవరి 15 నాటికి 10 జిల్లాలకు ఉద్యమం వ్యాపించింది. ప్రభుత్వ కార్యాలయాలలో పని కుంటు పడింది. పదిరోజులలో 10 వేలమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ప్రభుత్వం సత్యాగ్రహులపై అనేకచోట్ల లాఠీ ఛార్జీలు జరిపింది. స్త్రీలపైకూడా కొన్నిచోట్ల చేయిచేసుకోడం జరిగింది.

ప్రభుత్వం భావించినట్లు ఈ ఉద్యమం నన్నగిలలేదు. రైతులలో అసంతృప్తి ప్రాతిపదికంగా లేదని రైతులు అనుకూలమేనని చెప్పినమాటలు బూటకమని తేలిపోతున్నది.

ఈ రూపాయల పెంపుదల రైల్వేలకు ఉన్న మిగులులో తప్ప ఇతరులకు కాదు యజమానుల సంఘం పెట్టిన మొదటి హంసపాదు, ఇనిబెంగార్, బీహార్ గనులలోని బొగ్గు శ్రేష్ఠమైనది. గనుక ఆ బొగ్గును అమ్ముకు సుమారు అని మూడాయలు పెంచాలనేది రెండో హంసపాదు.

తాడాపాత్రలనుబట్టిచూస్తే ఏదీనైతే యజమానుల సంఘం వదులుకున్నదు. వాళ్ళకు ఆశగా 5 రూపాయల పెంపుదలను బొగ్గు సప్లయి చేస్తామని, కాని నిజమైన ధరను విడిచి పర్యవసాన్నా తగ్గాత్ని పెంచాలంటోవారని యజమానుల సంఘం తెలియజేసింది.

అనివార్యమైనధరు ఏదో బహుశా అట్టోమను (కోగాం ప్రభుత్వం ప్రభుత్వం మాట నెట్లు యజమానుల సంఘ ప్రతినిధి ఎక్కడం వారు. యజమానులు "ప్రజా సౌకర్యం దృష్టితో, దేశభక్తితో తగ్గాలనుకున్నారు తగ్గించమంటోవారికి ఇష్టపడక తున్నట్లు కొన్ని వత్రికలు ప్రచారం చేశాయి

